కవిత ఫాలోవర్స్ మానవత్వం

పరీక్ష రాసే విద్యార్థులకు ఏర్పాటు చేసిన ఆటోలు

వాటర్ బాటిల్స్‌ను అందజేస్తున్న ఫాలోవర్స్

మహబూబాబాద్ రూరల్, మార్చి 21 : పదో తరగతి విద్యార్థులకు మాజీ ఎంపీ, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత ఫాలోవర్స్ చేయూతనిచ్చారు. పరీక్షలకు వెళ్లేందుకు 30 ఆటోలతో ప్రత్యేక సౌకర్యాలు కల్పించి మానవత్వం చాటుకున్నారు. శుక్రవారం పట్టణంలో పదో తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో కవితక్క ఫాలోవర్స్ బోడ లక్ష్మణ్ నాయక్, రాము, మనాది రాజేశ్ ఆధ్వర్యంలో సుదూర ప్రాంతాల నుంచి పరీక్ష రాయడానికి వచ్చే విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేక ఆటోలు ఏర్పాటు చేయించారు. దీంతో పాటు సెంటర్ వద్ద విద్యార్థులకు వాటర్ బాటిల్స్ అందజేశారు. ఈ మేరకు మాలోత్ కవిత, హరితమ్మకు విద్యార్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఫీల్డ్ అసిస్టెంట్ అక్రమాలపై విచారణ

విచారణ చేపడుతున్న ఎంపీడీవో విజయ

మరిపెడ, మార్చి 21 : మండలంలోని ఎల్లంపేట గ్రామ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ ఐనాల మైసయ్య 2023-24లో చేపట్టిన పనుల్లో అక్రమాలకు పాల్పడ్డారంటూ గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు శుక్రవారం పంచాయతీ కార్యాలయంలో ఎంపీడీవో విజయ విచారణ చేపట్టారు. ఫీల్డ్ అసిస్టెంట్ తన ఇద్దరు కుమారులు, భార్య పేరు మీద జాబ్ కార్డులు పొంది మస్టర్‌లో హాజరు వేసి, డబ్బులు పొందాడని, అలాగే, పోని బత్తె వీరయ్య పేరుపై మస్టర్ హాజరు వేసి డబ్బులు పంచుకున్నాడని, టేకు చెట్ల డబ్బులు రూ.30వేలు వస్తే రూ.15వేలు తీసుకున్నాడని, కొత్త జాబ్ కార్డుల కోసం డబ్బులు వసూలు చేశాడని గ్రామస్తులు ఆరోపించారు. ఈ మేరకు కలెక్టర్, డీఆర్డీవోకు ఫిర్యాదు చేయడంతో విచారణ చేపట్టినట్లు ఎంపీడీవో తెలిపారు. నివేదికను కలెక్టర్‌కు అందజేయనున్నట్లు చెప్పారు. కాగా, విచారణ సమయంలో ఫీల్డ్ అసిస్టెంట్, ఫిర్యాదుదారుల అనుచరుల మధ్య వాగ్వాదం జరిగింది. ఎంపీవో సోమ్లా, ఈసీ నరేశ్, టీఏ సందీప్ పాల్గొన్నారు.

వీవోఏల సమస్యలు పరిష్కరించాలి

మరిపెడ, మార్చి 21 : రాష్ట్రంలోని వీవోఏల సమస్యలు పరిష్కరించి, వారి వేతనాలు పెంచాలని కోరుతూ మండలంలోని చిల్లంచర్ల వీవోఏ, సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు మారిపెల్లి మాధవి అధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్‌లో మంత్రులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, జాపల్లి కృష్ణారావు, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవిత, వీవోఏ సంఘం గౌరవ అధ్యక్షుడు రూప్‌సింగ్ సహకారంతో సంఘం సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పట్టూరి తిరుపతి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కన్నం శారద, రాష్ట్ర కార్యదర్శి బొమ్మారాపు అనురాధ పాల్గొన్నారు.

'రాజీవ్ యువ వికాస్'ను సద్వినియోగం చేసుకోవాలి

పెద్దవంగర/నెల్లికుదురు, మార్చి 21: అర్హులైన ఎస్సీ యువత రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పెద్దవంగర ఎంపీడీవో వేణుమాధవ్, నెల్లికుదురు ఎంపీడీవో బాలరాజు శుక్రవారం వేర్వేరు ప్రకటనల్లో సూచించారు. నిరుద్యోగ యువత స్వయం ఉపాధి కోసం ఏప్రిల్ 5 వరకు దరఖాస్తు చేసుకోచ్చని తెలిపారు. వివరాలకు ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో గాని, https://tgobmms.cgg.gov.in వైబ్ సైట్‌లో గాని సంప్రదించాలని సూచించారు.

పర్యావరణ రక్షణ అందరి బాధ్యత

ర్యాలీ నిర్వహిస్తున్న అటవీ సిబ్బంది

బయ్యారం, మార్చి 21 : పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ఎఫ్ఆర్‌వో సువర్ణ లారెడ్డి అన్నారు. ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవాళి మనుగడకు జీవనాధారమైన చెట్లను కాపాడాలన్నారు. కార్యక్రమంలో డీఆర్‌వో రమేశ్, రవికుమార్, సాంబశివరావు, సిబ్బంది రాంబాబు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ WANTED Telecallers in Education Sector. Salary 10,000/- Full time & part time 5,000/- Incentives are 10,000/- per Admission Cont:9908432153 & 7288826032.
NTW-6572

గేటెడ్ కమ్యూనిటి ఇండిపెండెంట్ హౌసెస్

★ గోపాలపురం (HNK), 0% వడ్డీతో సులభ వాయిదాలతో సొంత ఇంటి కలను సాకారం చేసుకోండి. KUDA Approved గేటెడ్ కమ్యూనిటి ఇండిపెండెంట్ హౌసెస్ (2BHK) సెల్: 6305185315.
NTW-332483

WANTED TEACHERS

★WANTED TEACHERS For High School Section with B. Ed., & For Primary Section with Graduation. Send your Resume Whatsapp:9949033066/9989429744.
NTW-482

CHANGE OF NAME

★I, PUSHPALATHA (Old Name) H.NO. 1-1-43/B Door NO.202, 2nd Floor Anurag Enclave, Chaitanyapuri Colony, Hanumakonda Dist. have Changed my name from PUSHPALATHA (Old Name) to PARAKUTTH PUSHPALATHA(New Name) w/o SIVARAMAN VENKATAKRISHNAN for all purposes.
NTW-6573

WANTED

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-330663-AII

LOST OF DOCUMENTS

★I SANJAR UNNISA BEGUM w/o Mohammed Hussain, H No. 14-6-45 Nizam pura, Warangal Dist-506002. Lost my Original Gift deed D.NO. 1296/1983 of SRO, Warangal (R.O) while travelling from Nizam pura Mandi bazar to Charbowli On. 15-03-2025 in Auto Rickshaw. If anybody found please inform me.Cell: 9848886278.
NTW-6574

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

తొర్రూరు : పరీక్ష రాసేందుకు వస్తున్న విద్యార్థులు

మరిపెడ : విద్యార్థులను తనిఖీ చేస్తున్న సిబ్బంది

దంతాలపల్లి : పరీక్ష రాసి బయటకు వస్తున్న విద్యార్థులు

ప్రశాంతంగా 'పది' పరీక్షలు ప్రారంభం

జిల్లాలో 99.9 శాతం హాజరు నమోదు

మహబూబాబాద్ రూరల్, మార్చి 21 : జిల్లాలో పదో తరగతి వార్షిక పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం జిల్లాలో మొత్తం 46 పరీక్ష కేంద్రాల్లో నిర్వహించిన మొదటి పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు డీఈవో రవీందర్‌రెడ్డి తెలిపారు. మొత్తం 8,183 మంది విద్యార్థులకు 8,176 మంది హాజరుకాగా, ఏడుగురు గైర్హాజరైనట్లు పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 99.9 శాతం హాజరు నమోదైనట్లు తెలిపారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో ముందస్తుగా విద్యార్థులకు తాగునీరు, టాయ్‌లెట్ సౌకర్యాలు కల్పించారు. ఎస్సై స్థాయి అధికారులతో బందోబస్తు నిర్వహించారు. పట్టణంలో బాలుర ఉన్నత పాఠశాల పరీక్ష సెంటర్‌ను కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సందర్శించి, పరీక్ష సరళి తెలుసుకున్నారు. ఇతర మండలాల్లో సెంటర్లను ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు పరిశీలించాయి.

మహబూబాబాద్ రూరల్ : పరీక్ష సరళి పరిశీలిస్తున్న కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్

చిన్నగూడూరు : పరీక్షా కేంద్రం వద్ద పోలీసుల బందోబస్తు

చేపల వేటకు వెళ్లి కరెంట్ షాక్‌తో ఒకరి మృతి

మోహన్(ఫైల్)

నర్సింహులపేట, మార్చి 21 : విద్యుత్ వైర్‌తో చేపలు పట్టేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు షాక్ కొట్టి ఒకరి మృతి చెందిన ఘటన మండలంలోని కొమ్ములవంచ గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన పార్నంది మోహన్(33) శుక్రవారం ఉదయం గ్రామ శివారులోని ఆకేరు వాగులోని నీటి కుంటలో విద్యుత్‌తో చేపలు పెట్టేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై మాలోత్ సురేశ్ తెలిపారు.

ట్రాక్టర్ ట్రాలీ మీద పడి రైతు..

రమేశ్(ఫైల్)

దంతాలపల్లి, మార్చి 21 : వ్యవసాయ పనులు చేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ ట్రాలీ కింద పడి రైతు మృతి చెందిన ఘటన మండలంలో శుక్రవారం చోటు చేసుకుంది. ఎస్సై రాజు కథనం ప్రకారం.. నర్సింహులపేట మండలం కొమ్ములవంచ శివారు దుబ్బతండాకు చెందిన జాటోత్ రమేశ్(35) మండలంలోని బొడ్లాడ శివారులో ఉన్న వ్యవసాయ భూమిలో మక్కజొన్న సాగు చేశాడు. మక్కలు కోతకు రావడంతో వాటిని తీసుకెళ్లేందుకు మరో రైతు వద్ద ట్రాక్టర్ తీసుకొని వచ్చాడు. మక్కజొన్నలు ట్రాక్టర్‌లో వేసి వాటిని దించేందుకు ట్రాక్టర్ డబ్బాను పైకి లేపారు. అయితే, హైడ్రాలిక్ సమస్యతో డబ్బా కిందకు దిగకపోవడంతో రమేశ్ దానిని సరిచేసే ప్రయత్నం చేస్తుండగా ఒక్కసారిగా డబ్బా రమేశ్‌పై పడింది. దీంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య నీల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు

తాటి చెట్టు పైనుంచి పడి గీత కార్మికుడికి గాయాలు

దంతాలపల్లి, మార్చి 21 : తాటి చెట్టు పైనుంచి జారి పడిన గీత కార్మికుడికి గాయాలైన ఘటన మండలంలో శుక్రవారం సాయంత్రం చోటు చేసుకుంది. మండలంలోని దాట్ల గ్రామానికి చెందిన చిర్ర శ్రీను రోజు మాదిరి తాటి చెట్లు ఎక్కేందుకు వెళ్లాడు. చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు జారి కింద పడడంతో అతడికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు దవాఖానకు తరలించారు.

పోలీసులకు ఫిర్యాదు

దంతాలపల్లి, మార్చి 21 : మండలంలోని బీరిశెట్టిగూడెంలో ఏసుక్రీస్తు కరపత్రాలు, పుస్తకాలను దహనం చేసిన వ్యక్తులను శిక్షించాలని కోరుతూ శుక్రవారం క్రైస్తవ సంఘం ఆధ్వర్యంలో పోలీసులకు ఫిర్యాదు చేశారు. నాయకులు డేవిడ్, వీరన్న, దావీదు, భాస్కర్, రాజేశ్, సతీశ్ పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

మహబూబాబాద్ రూరల్, మార్చి 21 : అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను రూరల్ పోలీసులు శుక్రవారం సీజ్ చేశారు. రూరల్ ఎస్సై దీపికారెడ్డి కథనం ప్రకారం.. మండలంలోని వేంనూరు శివారు మున్నేరు వాగు నుంచి అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్నారనే సమాచారం మేరకు పోలీసులు శుక్రవారం తనిఖీ చేసి, ట్రాక్టర్‌ను సీజ్ చేశారు. యజమాని మురళితోపాటు డ్రైవర్ ప్రవీణ్‌పై కేసు నమోదు చేశారు.

తొర్రూరులో బాలికకు అక్రమంగా అబార్షన్

- అమ్మ దవాఖానపై కేసు నమోదు
- గర్భధారణకు కారణమైన ఇద్దరిపై పోక్సో కేసు

తొర్రూరు, మార్చి 21 : మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలంలోని అమ్మ దవాఖానలో ఓ బాలికకు అక్రమంగా గర్భస్రావం చేయించిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ సంఘటనపై చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (సీడబ్ల్యూసీ) అధికారులతో పాటు, పోలీసులు, వైద్యాధికారులు దవాఖానకు చేరుకొని విచారణ చేపట్టారు. నర్సింహులపేట మండలానికి చెందిన ఓ బాలికను ఆమె తల్లి ప్రోద్బలంతో మరిపెడ మండలం చిల్లంచర్లకు చెందిన పోలోజు రాము పలు సార్లు మత్తు మందు ఇచ్చి లైంగిక దాడికి పాల్పడ్డాడు. దీంతో బాలిక గర్భవతి కావడంతో విషయం తల్లికి చెప్పింది. విషయాన్ని రెండు నెలలుగా గోప్యంగా ఉంచిన బాలికకు ఆరోగ్య సమస్యలు రావడంతో తల్లి ఈ నెల 19న తొర్రూరులోని అమ్మ దవాఖానకు తీసుకొచ్చింది. అక్కడ వైద్యుడు మొదట గర్భస్రావానికి అవసరమైన మందులు రాసిచ్చి, రెండు రోజుల తర్వాత రావాలని సూచించాడు. దీంతో, శుక్రవారం బాలికను మళ్లీ దవాఖానకు తీసుకెళ్లగా, గర్భస్రావం పూర్తి చేయించారు. ఈ విషయం తెలిసిన స్థానికులు వెంటనే చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (సీడబ్ల్యూసీ) చైర్‌పర్సన్ నాగవాణికి సమాచారం అందించగా, ఆమె తొర్రూరు పోలీస్ సిబ్బంది, ప్రభుత్వ వైద్యుడు మీరజ్, ఐసీడీఎస్ సిబ్బందితో దవాఖానకు చేరుకున్నారు. బాలికకు అక్రమంగా అబార్షన్ చేసినట్లు గుర్తించి విచారణ ప్రారంభించారు. అనంతరం తొర్రూరు పోలీస్ స్టేషన్‌లో అదనపు సీడీపీవో విజయలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. అలాగే, అమ్మ ప్రైవేట్ దవాఖానను జిల్లా వైద్యాధికారులు సీజ్ చేస్తున్నట్లు సమాచారం.

ఇద్దరిపై పోక్సో కేసు నమోదు

బాలిక గర్భవతి కావడానికి కారణమైన చిలంచర్ల గ్రామానికి చెందిన పోలోజు రాముతోపాటు బాలిక తల్లిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు తొర్రూరు ఎస్సై గొల్లమూడి ఉపేందర్ తెలిపారు. అలాగే, బాలికకు ఎలాంటి అనుమతులు లేకుండా అబార్షన్ చేసిన అమ్మ దవాఖానతోపాటు డాక్టర్‌పై కూడా కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఈ ఘటనపై పూర్తిస్థాయిలో దర్యాప్తు కొనసాగుతోందని, నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పేదలకు వరం కల్యాణలక్ష్మి

బయ్యారం/దంతాలపల్లి, మార్చి 21 : కల్యాణలక్ష్మి పథకం పేద కుటుంబాలకు వరమని ఎమ్మెల్యే కోరం కనకయ్యఅన్నారు. బయ్యారం మండల పరిషత్ కార్యాలయంలో తహసీల్దార్ విజయ అధ్యక్షతన శుక్రవారం 82 మందికి కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం కొత్తపేట, గథంపల్లి గ్రామాల్లో రూ.83 లక్షల వ్యయంతో తలపెట్టిన సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఎంపీడీవో విజయలక్ష్మి, సొసైటీ చైర్మెన్ మూలమధుకర్‌రెడ్డి పాల్గొన్నారు. అలాగే, దంతాలపల్లిలోని రైతు వేదికలో వివిధ గ్రామాలకు చెందిన 14 మంది లబ్ధిదారులకు మండల ప్రత్యేకాధికారి వీరన్న చేతుల మీదుగా కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ చంద్ర రాజేశ్వర్, ఎంపీడీవో వివేక్ రామ్, ఆర్ఐ నజీమోద్దీన్ పాల్గొన్నారు

ఇసుక లభ్యతను పరిశీలించిన అధికారులు

తొర్రూరు మార్చి 21 : మండలంలోని గ్రామాల్లోని వాగుల్లో ఇసుక లభ్యత, నీటిమట్టాన్ని అధికారులు శుక్రవారం పరిశీలించారు. మడిపల్లి, జమస్థాన్‌పురం, సోమారపుకుంట తండా, కంటాయపాలెం గ్రామాల్లో గ్రౌండ్ వాటర్ డిపార్ట్మెంట్, మైన్స్ అండ్ జియాలజీ, ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులు సంయుక్తంగా పరిశీలించినట్లు తహసీల్దార్ శ్రీనివాస్ తెలిపారు. మైన్స్ అండ్ జియాలజీ ఏడీ వెంకటరమణ, ఇరిగేషన్ డీఈ శ్యాం కుమార్, ఆర్ఐ బషీర్, సర్వేయర్ గురువేశ్ పాల్గొన్నారు.

నేడు నీటి సంరక్షణపై సదస్సు

కురవి, మార్చి 21 : ప్రపంచ నీటి దినోత్సవం పురస్కరించుకుని మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం నీటి సంరక్షణపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు గ్రౌండ్ వాటర్ డిప్యూటీ డైరెక్టర్ వేముల సురేశ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

ఆశ వర్కర్లకు వేతనం పెంచాలి

ఇనుగుర్తి, మార్చి 21 : ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ఆరోగ్య సమస్యలు పరిష్కరిస్తున్న ఆశ వర్కర్లకు నెలకు రూ.26 వేల వేతనం ఇవ్వాలని సీఐటీయూ మండల కార్యదర్శి జల్లె జయరాజ్ అన్నారు. ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం మండల కేంద్రంలో ప్లకార్డులు ప్రదర్శించి, నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీస వేతన చట్టం అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. కార్యక్రమంలో గుజ్జు నూరి లలిత, మంజుల, శ్యామల, అరుణ పాల్గొన్నారు.

సికిల్‌సెల్ వ్యాధిపై అవగాహన

మహబూబాబాద్ రూరల్, మార్చి 21 : జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని లయన్స్ క్లబ్‌లో నేషనల్ సికిల్ సెల్ ఎనీమియాపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మురళీధర్ మాట్లాడుతూ సికిల్‌సెల్ వ్యాధి వంశానుగత రక్త రుగ్మత వల్ల ఏర్పడుతుందన్నారు. ఈ వ్యాధి ఉన్న వారు వెంటనే చికిత్స తీసుకోవాలని సూచించారు. ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ సారంగం, సుధీర్ రెడ్డి, నాగేశ్వరరావు, శ్రవణ్ కుమార్, విజయ్, గణేశ్ పాల్గొన్నారు.

గూడూరు అంగడి వేలం ఆదాయం రూ.17.10 లక్షలు

గూడూరు, మార్చి 21 : గూడూరు అంగడి వేలంలో రూ.17.10లక్షల ఆదాయం వచ్చింది. ఏప్రిల్ 1 నుంచి 2026 మార్చి 31 వరకు పీసా కమిటీ సభ్యులు లీజుకు తీసుకున్నారు. గూడూరు గ్రామ ప్రత్యేక అధికారి, తహసీల్దార్ శ్వేత అధ్యక్షతన శుక్రవారం జరిగిన గ్రామసభలో వేలం నిర్వహించారు. డీఎల్‌పీవో కనకదుర్గ హాజరయ్యారు. రూ.2లక్షల చొప్పున ధరావత్తు సొమ్ము చెల్లించి, 40 మంది పాల్గొన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర రూ.17లక్షలుగా పంచాయతీ కార్యదర్శి అశోక్ ప్రకటించగా సభ్యులు రింగుగా ఏర్పడి మంతనాలు చేసుకుని, సీక్రెట్ టెండర్లు వేయాలని సూచించారు. ఈ వేలంలో వాంకుడోత్ సోమన్న రూ.17.10లక్షలకు టెండర్ కోడ్ చేయగా అతడికే అంగడి నిర్వహణను అప్పగించారు. వాహనాల కోసం వేలం నిర్వహించగా భూక్యా సురేశ్ రూ.20వేలకు దక్కించుకున్నాడు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి

డోర్నకల్, మార్చి 21 : విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు సీఈ ఆపరేషన్ రాజు చౌహాన్ అన్నారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా శుక్రవారం తోడేళ్ల గూడెం, ముల్కలపల్లికి విడివిడిగా బ్రేకర్లను అమర్చారు. అలాగే, ముల్కలపల్లిలో కొత్తగా ట్రాన్స్‌ఫార్మర్లను చార్జ్ చేశారు. కార్యక్రమంలో జనగామ ఎస్ఈ నరేశ్, డీఈ విజయ్ కుమార్, ఏడీఈ రమేశ్, ఏఈ కిరణ్ పాల్గొన్నారు.

పశువులకు టీకాలు

డోర్నకల్ , మార్చి 21 : డోర్నకల్ పశు వైద్యాధికారి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో హూస్య తండాలో పశువులకు లంపీ స్కిన్ వ్యాధి నివారణ టీకాలను శుక్రవారం వేశారు. ఈ సందర్భంగా 185 ఆవులు, దూడలకు టీకాలు వేసినట్లు తెలిపారు. సిబ్బంది చంద్రయ్య, సులేమాన్, కళ్లెపు అశోక్, రషీద్ పాల్గొన్నారు.

కూలీల ఆటోను ఢీకొన్న లారీ

- ఒకరు మృతి.. ఐదుగురి పరిస్థితి విషమం
- 12 మందికి గాయాలు

నర్సింహులపేట, మార్చి 12 : పొట్టచేతపట్టుకొని వలసబాట పట్టిన కూలీల్లో ఒకరిని లారీ రూపంలో మృత్యువు కబళించింది. ఆటోడ్రైవర్ సహా 18 మంది గాయాలతో దవాఖాన పాలయ్యారు. ఈ ఘటన పెద్దనాగారం శివారులో శుక్రవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. జిల్లాలో వర్షాభావంతో పనులు కూడా దొరకని పరిస్థితుల్లో తొర్రూరు మండలం చర్లపాలెం, ఫతేపురం గ్రామాలకు చెందిన పలువురు ఎక్కడ పని దొరికితే అక్కడికి వెళ్తున్నారు. రోజులాగే శుక్రవారం ఆటోలో 17 మంది కూలీలు ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలంలోని సుబ్లేడుకు బయలుదేరారు. ఈ క్రమంలో మండలంలోని పెద్దనాగారం శివారు హాజ్యతండా ఇటుక బట్టీ సమీపంలో జాతీయ రహదారిపై ఖమ్మం నుంచి వరంగల్ వైపు వెళ్తున్న లారీ ఆటోను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటో పైకెగిరి కింద పడింది. ఆటోలో ఉన్న 18 మందికి గాయాలయ్యాయి. గూడెల్లి అరుణ(38), ధర్మారపు సోమక్క, ధర్మారపు ఉప్పలమ్మ, సునీత, గూడెల్లి దుర్గమ్మ, సుమలత, ఆటో డ్రైవర్ ధర్మారపు పవన్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వీరిని చికిత్స నిమిత్తం మహబూబాబాద్ ఏరియా దవాఖానకు మూడు 108 వాహనాల్లో చికిత్స నిమిత్తం తరలించారు. దవాఖానలో చికిత్స పొందుతూ అరుణ మృతి చెందింది. వీరితోపాటు ధర్మారపు సాలమ్మ, సత్తమ్మ, లక్ష్మి, రాములమ్మ, యాకమ్మ, వీరమ్మ, సైదమ్మ, ఎల్లమ్మ, మంగమ్మ, జయమ్మకు తీవ్రగాయాలు కావడంతో వైద్య సేవలు అందిస్తున్నారు. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో ఎంజీఎం దవాఖానకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మాలోత్ సురేశ్ తెలిపారు.

హాజ్యతండా సమీపంలో బోల్తా పడిన ఆటో

బాధితులను పరామర్శిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అరుణ(ఫైల్)

ప్రమాద బాధితులకు పరామర్శ

తొర్రూరు : చర్లపాలెం, ఫతేపూర్ గ్రామాలకు చెందిన 18 మంది కూలీలు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి దవాఖానలో చికిత్స పొందుతుండగా బాధితులను తొర్రూరు మాజీ జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, బీఆర్ఎస్ తొర్రూరు మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు పరామర్శించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు. వారివెంట డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, మార్నేని వెంకన్న, ఎండీ పాషా, మార్నేని రఘు, నలమాస ప్రమోద్, మంగళపల్లి కన్ను, ధర్మారపు కిరణ్ తదితరులు ఉన్నారు.

అమ్మాపురం చెరువు నీరు వృథా

తూమును తీసేసిన గుర్తుతెలియని వ్యక్తులు

తొర్రూరు మార్చి 21: మండలంలోని అమ్మాపురం చెరువు తూమును గుర్తుతెలియని వ్యక్తులు శుక్రవారం లేపారు. తూమును తొలగించడంతో చెరువులోని నీరు వృథాగా పోతున్నది. గమనించిన మండల రైతు సంఘం కార్యదర్శి కొత్త వెంకటరెడ్డి విషయాన్ని ఇరిగేషన్ అధికారులకు చెప్పాడు. వెంటనే స్పందించిన అధికారులు చెరువును సందర్శించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ ఏఈ సాయికిరణ్ మాట్లాడుతూ గుర్తుతెలియని వ్యక్తులు చెరువులో తూమును లేపారని, వారిపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తూమును మరమ్మతు చేయడానికి ప్రయత్నిస్తున్నామని, రెండు రోజుల్లో పూర్తి చేసి, నీటిని వృథాగా పోకుండా చూస్తామని చెప్పారు. కాగా, చెరువుకు నష్టం కలిగించిన వారిపై కఠిన చర్యలు తీసుకొనని, త్వరగా మరమ్మతు చేయాలని స్థానిక రైతులు, గ్రామస్తులు కోరారు.

ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ పోటీలకు హేమంత్

కేసముద్రం, మార్చి 21 : చండీఘర్ రాష్ట్రంలో శనివారం నుంచి 27 వరకు జరిగే ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ రోయింగ్ చాంపియన్ షిప్ పోటీల్లో మండల కేంద్రానికి చెందిన నల్లగొండ హేమంత్ పాల్గొననున్నట్లు ఫిజికల్ డైరెక్టర్ నల్లగొండ అశోక్ తెలిపారు. హైదరాబాద్‌లో డిగ్రీ చదువుతున్న హేమంత్ ఓయూ తరపున ఆడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు హేమంత్‌ను గ్రామస్తులు అభినందించారు.

యువత నైపుణ్యం పెంపొందించుకోవాలి

విద్యార్థినులకు ప్రశంసా పత్రాలను అందజేస్తున్న డీఈవో రవీందర్‌రెడ్డి

మహబూబాబాద్ రూరల్, మార్చి 21 : నేటి యువత చదువుతో పాటు నైపుణ్యాలను సైతం పెంపొందించుకోవాలని డీఈవో రవీందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలో నిర్వహించిన మై భారత్ యువ పోటీల్లో గిరిజన బాలికల డిగ్రీ కళాశాల విద్యార్థిని ప్రత్యూష, వైష్ణవి ప్రథమ బహుమతి సాధించార